MANA BALAGAM
మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**మల్యాల, జూలై 14 (మన బలగం):**




చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సంస్థల సన్నాహక సమావేశం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు కింద సుమారు రూ.70 వేల కోట్లు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్, సకాలంలో ఎరువులు, విత్తనాలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు వంటి అనేక పథకాలు అమలయ్యాయి. 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి చెందాయి," అని తెలిపారు.

ముత్యంపేట నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, పల్లెదవాఖానను ప్రత్యేకంగా ఉదాహరణగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు టికెట్లు ఎవరికొచ్చినా, రిజర్వేషన్ ఏదైనా వచ్చినా, పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

"కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లేలా ప్రజలకు వివరించాలి. గత 20 నెలల కాంగ్రెస్ పాలనతో వాటిని పోల్చి ప్రజల ముందుకు వెళ్లాలి," అని అన్నారు. యూరియా బస్తాల కోసం రైతులు ప్యాక్స్ కేంద్రాల్లో పడుతున్న అవస్థలు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్న సమస్యలు, నీటి కొరత వంటి అంశాలను ప్రస్తావించారు.

అలాగే, "ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు తెలియజేయాలి. ప్రతి గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా జడ్పీ చైర్మన్ స్థాయి వరకు టీఆర్ఎస్ అభ్యర్థులే గెలవాలి," అని పిలుపునిచ్చారు.

కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఈ సమావేశాన్ని ప్రారంభించడం తనకు గర్వకారణమని రవిశంకర్ తెలిపారు. గత టీఆర్ఎస్ పాలనలో కొండగట్టు అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించగా, రూ.100 కోట్లు విడుదల చేశామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను నిలిపివేసిందని ఆరోపించారు. అలాగే తానే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొండగట్టులో 15 మందికి ఉద్యోగాలు కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ త్రినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం మల్లేశం, మాజీ ప్యాక్స్ చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, ఎడపల్లి అశోక్, మల్యాల టీఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అజారుద్దీన్, బద్దం రామచంద్రారెడ్డి, కాటిపల్లి స్వామిమిరెడ్డి, సంత మోహన్ రెడ్డి, దుమ్ము పోశయ్య, బుర్ర అంజయ్య, బలే సంజీవ్, కొంక నరశయ్య, డిష్ మల్లేశం, పంజాల మల్లేశం, యూత్ సభ్యులు ధశరథం, దొంతరవేని శేఖర్, చంద్ అరుణ్, జోగినిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి రూ.50,000 ఆర్థిక సహాయం



**మల్యాల, జూలై 14 (మన బలగం):**

తాటిపెల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన అట్ల రామును ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా నిలిచింది. చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చేతుల మీదుగా మంగళవారం మల్యాల మండల కేంద్రంలో రూ.50,000 (యాభైవేల రూపాయల) ఆర్థిక పునరావాస చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సంక్షేమాధికారి డా. నరేష్, మల్యాల సూపర్వైజర్ పవిత్ర, మ్యాక్ సంస్థ ప్రతినిధులు లక్ష్మణ్, దొంగ ఆనందరెడ్డి, బండి రవి గౌడ్, మర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, "సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. అట్ల రామును ప్రభుత్వం పునరావాస పథకం కింద ఆర్థికంగా ఆదుకోవడం ఓ ఉదాహరణ," అని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్పల్లి, జూలై 14 (మన బలగం):**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హోన్నాజీపేట్ జడ్పీ హై స్కూల్‌కి చెందిన 2010–11 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎంతో ఉత్సాహంగా, స్నేహభావంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు సుశీల్ కుమార్, రమా, చిన్నయ్య గార్లకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు.

ఈ సందర్భంగా సుశీల్ కుమార్ మాట్లాడుతూ, “విద్యార్థులు ఎదిగిన తర్వాత ఉపాధ్యాయులను గుర్తుంచుకుని సన్మానించడం గొప్ప విషయం. మీరు జీవితంలో నిలదొక్కుకొని మమ్మల్ని మరిచిపోకపోవడం ఎంతో ఆనందంగా ఉంది,” అని భావోద్వేగంగా స్పందించారు.

పూర్వ విద్యార్థి పాలేపు సుమన్ మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం ఎంతో సంతోషకరం,” అన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎస్సై లక్ష్మణ్ మెరుపు దాడి..

## 20 లీటర్ల గుడుంబా.. ముడి సరుకులు పట్టివేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 14 మన బలగం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో భూక్య లలిత భర్త రాజు అను ఆమె ఇంటిలో నిషేధిత గుడుంబా తయారు చేస్తుండగా వీర్నపల్లి ఎస్సై లక్ష్మణ్, సిబ్బంది సంయుక్తంగా తనిఖీ చేసి 20 లీటర్ల గుడుంబా, తయారు చేసే ముడి పదార్థము పట్టుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను హాని కలిగించే గుడుంబా లాంటి వాటిని తయారు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని , 20 లీటర్ల గుడుంబా తయారీ ముడి పదార్థమును ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసామని ఎస్సై వి లక్ష్మణ్ తెలిపినారు.

# సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై14 మన బలగం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని వన్ పెల్లి గ్రామంలో ఎస్సై లక్ష్మణ్ ప్రజలతో సామూహిక మీటిం గ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన దానితోపాటు 19 30 ఉపయోగాలు గురించి వివరించారు. సీసీ కెమెరాలతో ఉన్న లాభాలు,, రోడ్డు భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలల నుంచే ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదగాలి: నార్కోటిక్స్ ఎస్పీ రామ్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 14 (మన బలగం):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదగాలన్నది తన ఆకాంక్ష అని నార్కోటిక్స్ ఎస్పీ భూక్య రామ్ రెడ్డి నాయక్ తెలిపారు. ఆయన తండ్రి పేరిట స్థాపించిన భూక్య ధర్మానాయక్ ట్రస్ట్ ద్వారా వీర్నపల్లి మండలంలోని ఉమ్మడి గర్జనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా టైలు, బెల్టులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి బోధన జరుగుతోంది. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను చదువులో ప్రోత్సహించాలి. విజయం కోసం ప్రైవేట్ పాఠశాలల్లోనే చదవాలన్న అపోహను పోగొట్టాలి," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, హెచ్ఎం తిరుపతి జాదవ్, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్లు నవీన్, రాకేష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొత్తం 150 మంది విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.




# ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 14 (మన బలగం):**




వికలాంగుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధమవుతున్నామని ఎమ్మార్పీఎస్ నేతలు వెల్లడించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారులతో నిర్వహించిన సమావేశంలో ఆగస్టు 13న హైదరాబాదులో నిర్వహించనున్న "చలో హైదరాబాద్ – వికలాంగుల మహా గర్జన" సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవతం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "జూలై 27న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సన్నాహక సభ నిర్వహించబోతున్నాం. అందులోని ప్రతినివేశం ద్వారా పెన్షన్ హామీలను అమలు చేయాలన్న డిమాండ్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం" అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు:**

- వికలాంగుల పెన్షన్ రూ.6,000కి పెంపు
- చేయూత పెన్షన్ రూ.4,000కు పెంపు
- తీవ్ర వికలాంగులకు రూ.15,000
- RTCలో ఉచిత ప్రయాణం
- ఈ హామీలను వెంటనే అమలు చేయాలని, కేంద్రంగా 25 ప్రధాన డిమాండ్లతో హైదరాబాదులో మహా గర్జన సభ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**జిల్లా నుంచే పోరాటానికి బీజం:**

జూలై 27న సిరిసిల్లలో జరిగే సన్నాహక సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయన నాయకత్వంలో ఈ ఉద్యమానికి బలంగా నిలబడతామని, ప్రతి మండల కేంద్రం, గ్రామాల నుంచి వికలాంగులు, వృద్ధులు, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**సభ విజయవంతానికి కృషి చేయాలంటూ పిలుపు:**

జిల్లా, మండల, గ్రామస్థాయి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, వీహెచ్పీఎస్ నాయకులు ప్రతి గ్రామంలో తిరుగుతూ వికలాంగులకు ఈ వివరాలు తెలియజేసి జూలై 27న జరిగే సన్నాహక సభకు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గన్నపల్లి లక్ష్మణ్, మండపల్లి రవ ముదిరాజ్, దాసరపు నరసయ్య, పర్లపల్లి దేవరాజ్, దాచారపు బద్రి, అంతడుపుల పోచయ్య, బూర వేణు, కొలపాక లింగయ్య, గుగులోత్ తిరుపతి, నీలం యాదగిరి, సామల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.